


హిందీ మూలం:
జైనందన్
తెలుగు అనువాదం:
కొల్లూరి
సోమశంకర్



# అక్క



**తన చిన్ననాటి ఆకలిని దర్బారీ ప్రసాద్ ఆ రోజు వరకు మర్చిపోలేదు. బహుశా ఆయన దాన్ని మరచిపోవా లనుకోవడంలేదు కూడా.**

ఆకలి జ్ఞాపకం వచ్చినప్పుడల్లా ఒక్కో అన్నం మెతుకు విలువ ఆయనకి స్ఫురిస్తుంది. ఎవరైనా అన్నాన్ని వృధా చేసినా, పడేసినా ఆయనకు ఆకలి గుర్తొస్తుంది. నిన్న రాత్రి ఆయన కొడుకులు వాళ్ల మిత్రులకి విందు ఇచ్చారు. పొద్దున్నే పనమ్మాయి పెద్ద పాత్రల నిండా అన్నం, పలావు, మాంసం, సలాడ్, రొట్టెలు చెత్తకుండీలో పారేస్తుంటే చూసి ఆయన విలవిలలాడిపోయారు. ఆ పదార్థాలతో కనీసం ఇరవైమంది కడుపునిండా భోం చేయవచ్చు.

అన్నాన్ని ఈ విధంగా వృధా చేయడం ఆయనకి ఇంట్లోను, బయట తరచూ కనబడుతుంది. క్లబ్బులు, హోటళ్లు, పెళ్లి విందులు... మొదలైనచోట్ల జరిగే వృధాపై ఆయనకు ఎటూ అధికారం లేదు. కాని తన ఇంట్లో జరిగే వృధాపై ఎటువంటి అదుపు లేనందుకు ఆయన బాధపడుతుంటారు. ఆయనకి తనెక్కడో చదివిన ఓ విషయం గుర్తొచ్చింది ... 'మన దేశం మొత్తం మీద ఒకరోజులో వృధాచేసే ఆహార పదార్థాలతో, ఇథియోపియా, నమీబియా లేదా సొమాలియా లాంటి ఆకలి దేశాలలో ఒక సంవత్సరం పాటు కడుపునిండా తినొచ్చట.'

దర్బారీకి ఆయన తల్లి గుర్తొచ్చింది. చెరుగుతూన్నప్పుడో,

ఎండబెడుతున్నప్పుడో బియ్యం గింజలు కిందపడినా, వండుతూన్నప్పుడో వడ్డిస్తున్నప్పుడో మెతుకులు నేలమీద పడినా, ఒక్కో గింజను, మెతుకును ముత్యాలను లెక్కిస్తున్నట్లుగా లెక్కించి ఆవిడ పైకి తీసేది. ఆ మెతుకులు నిజంగా ముత్యాల్లా విలువైనవేనని ఆయనకీ తర్వాత తెలియజెప్పింది ఆకలి.

కొడుకులు పెద్దవాళ్లయ్యారు. అలా అని దర్బారీ మరీ వృద్ధుడవలేదు. పట్టణంలో ఉంటూ కూడా పల్లెటూరి వాడిలా ఉంటావని పిల్లలు వాళ్ల నాన్నని అంటూంటారు. అందులో నిజం లేకపోలేదు. తన గ్రామం, ఆకలిల సాంగత్యం ఆయన మనసుపై ఎంత ముద్ర వేసిందంటే... ఈ పట్టణం, ఇక్కడి భోజనమూ ఆయనపై ఎటువంటి ప్రభావం చూపలేకపోయాయి. ఆయన అన్నీ నేర్చుకున్నా, పట్నవాసానికి అవసరమైన లౌక్యం, కపటం మాత్రం నేర్చుకోలేదు. వీటినే 'తెలివితేటలు' అని పిల్లలు అంటారు. తండ్రికి ఈ తెలివి తేటలు లేవనే పిల్లలు ఆయన మాటలకీ పెద్దగా విలువివ్వరు. పిల్లలు తమ ఇష్టానుసారం ప్రవర్తిస్తూంటారు. వారి స్వాతంత్ర్యం పట్ల ఆయనకీ ఇబ్బందులు లేవు. వాళ్లని చూసినప్పుడల్లా ఆయనకు బాధ కలుగుతుంది. ఆ పిల్లలు తన ఇంటికి, గ్రామానికీ, జాతికీ, దేశానికీ సంబంధించనివారిలా అనిపిస్తారు. ఏదో దేశాన్ని, మరో ప్రపంచాన్ని వాళ్లు అనుకరిస్తున్నారనిపిస్తుంది. రోజంతా విందులు, విలాసాలు, ఆటలు, పాటలు! వాళ్ల దృష్టిలో ధనం సదుపుయోగమంటే ఇదే! పిల్లల ఆచార వ్యవహారాలు, ప్రవర్తన, తినే తిండి... ఇవేవీ ఆయనకీ మునుపు తెలియవు. ఒకే ఇంట్లో ఉంటున్నా, దర్బారీ తనదైన లోకంలో ఉండిపోయారు. ఆయన ఉద్దేశంలో ధనాన్ని సదుపయోగం చేయడం ఇలా కాదు. ఎందుకంటే జీవితం ఆయనకీ ఎన్నో పాఠాలు నేర్పింది. డబ్బు ఎవరు సంపాదించినా, ప్రపంచంలో ఆకలిని, రోగాలని రూపుమాపినప్పుడే ధనం సద్వినియోగమైనట్లుగా ఆయన భావిస్తారు.

***

ఆరు నెలల క్రితం గ్రామం నుంచి వాళ్లక్క ఉత్తరం రాసింది. ఆ ఉత్తరాన్ని సిరాతో కాక, కన్నీళ్లతో రాసినట్లుంది. అక్కది ఒక కిడ్నీ పాడయిపోయిందంట. ఆపరేషన్ చేసి దాన్ని బయటకు తీయాలట. లేకపోతే వ్యాధి రెండో కిడ్నీకి కూడ సోకవచ్చట. ఆవిడ ఎలాగోలా పదివేలు పోగు చేసిందట. ఇంకా ఐదువేలు కావాలట. ఇదీ ఆ ఉత్తరం సారాంశం! ప్రస్తుతం ఇంటికీ ఆర్థికమంత్రి పెద్ద కొడుకు. చిన్న కొడుకు సలహాదారు. దర్బారీ కొడుకులతో అత్తకు డబ్బులు పంపమని ఆరోసారి గుర్తుచేశారు.

"బాబూ, డబ్బులు పంపండి. అక్క నా తోబుట్టువు. నేను ఆమె ఋణమెంతో తీర్చుకోవాలి. ఋణంలా కాకపోయినా, ఒకే కడుపున పుట్టినందుకైనా, నేను అక్కకీ సహాయం చేసి తీరాలి. ఇది నా కనీస బాధ్యత..." అని అన్నారు.

"చెప్పారుగా నాన్నా, ఈ విషయం నాకు వదిలేయండి. డబ్బు ఏర్పాటవగానే పంపిస్తాను" చెప్పాడు చిన్నకొడుకు. కొడుకులిద్దరూ ఉన్నత పదవులలోనే ఉన్నారు. బాగానే సంపాదిస్తున్నారు. అయినా ... 'డబ్బు ఏర్పాటవడం'లో రహస్యం ఆయనకు అర్థం కాలేదు. రోజులు గడుస్తున్నాయి. ఇంట్లో విందులు జరుగుతున్నాయి. వింత వింత వస్తువులు వచ్చి చేరుతున్నాయి. కార్పెట్ పాత కర్టెన్లు ఇంకా చిరగక ముందే కొత్త కర్టెన్లు, ఏ రిపేర్లు లేకపోయినా పాత టీవీ, ఆడియో సిస్టంల మార్పిడి, మైక్రోవేవ్ ఓవెన్, వాక్యూం క్లీనర్. ఫోన్ బాగానే ఉన్నా కార్డ్‌లెస్, రెండు మోటారు సైకిళ్లున్నా ఇంకోటి, చీరలు, దుప్పట్లు... ఇవన్నీ అవసరం ఉన్నా లేకపోయినా మార్చేయడం... వీటికీ లెక్కేలేదు. పోనీ వాళ్ల సంపాదన వాళ్లిష్టం! దర్బారీ తన సొంత డబ్బుని కూడా తన ఇష్టప్రకారం ఖర్చు చేయలేదు. ఎందుకంటే ఇంటి బడ్జెట్‌ను రూపొందించేది ఆర్థిక మంత్రైన పెద్ద కొడుకు. ఇక లాభం లేదు. తను ప్రతిపక్షం పాత్ర పోషించాల్సిందే అని అనుకున్నారు దర్బారీ ప్రసాద్.

చాలా కోపంగా ముఖం పెట్టి, "ఏం నాయనా? మీ అత్తకీ పంపాల్సిన డబ్బు గురించి ఏమాలోచించావు? ఆవిడ అవసరం తీరిపోయాక పంపుతావా?" అంటూ తన చిన్న కొడుకుని అడిగారు.

"క్షమించండి నాన్నా, మీకు చెప్పడం మర్చిపోయాను. అత్తకి నేను డబ్బు పంపి చాలా రోజులైంది" చెప్పాడు చిన్నకొడుకు.

ఈ మాటలు అంత నమ్మదగ్గవిగా అనిపించలేదు.

"ఎంత పంపావు?" తిరిగి ప్రశ్నించారు దర్బారీ.

"వెయ్యి రూపాయలు" చెప్పాడతడు.

"వెయ్యి రూపాయలా? కాని అక్కకి ఐదువేలు కదా అవసరముంది" అన్నారాయన.

"అవసరాలకీ అంతెక్కడ నాన్నా, వాళ్లదేం పోయింది ఎంతైనా అడుగుతారు. కానీ ఇచ్చేవాళ్లే లెక్కలు చూసుకోవాలి. అంతకంటే ఎక్కువ ఇవ్వడం వీలుపడలేదు" అన్నాడతడు.

దర్బారీ ముఖం వాడిపోయింది. వణుకుతున్న కంఠంతో... "ఒకవేళ నాక్కూడా ఏదైనా జబ్బుచేసి పది, ఇరవైవేలు ఖర్చుచేయాల్సి వస్తే, నన్నూ వదిలేస్తారా?" అని అడిగారు.

"నాన్నా, మీరు ఏదేదో ఊహించుకుంటున్నారు. మీరు మీ పాతకాలపు పద్ధతులను వదలండి. మీ ఎమోషన్లు, సెంటిమెంట్లు మరెక్కడైనా ప్రదర్శించండి. అత్త అనాథేం కాదు. ఆమెకీ కుటుంబం ఉంది. కొడుకులు ఉన్నారు. అల్లుడు ఉన్నాడు." అన్నాడు చిన్న కొడుకు చిరాగ్గా.

దర్బారీ కళ్లలోంచి నీళ్లు బొటా



## జోకులెయ్యొద్దు

*'అర్మాన్' చిత్రం తాలూకు షూటింగుల్లో గ్రేసీసింగ్, హీరో అనిల్ కపూర్‌తో చాలా చనువుగా ప్రవర్తించిందనీ, ఇద్దరూ జోరుగా హుషారుగా సయ్యాటలాడారనీ చెప్పుకున్నారు. "ఆయనంటే నాకెంతో గౌరవం. ఆయన నుంచి నటనకు సంబంధించిన మెలకువలెన్నో తెలుసుకున్నాను. సెట్ల మీద తప్ప మరెక్కడా ప్రయివేట్‌గా కలుసుకోలేదు. అయినా ఇలాంటివి ఎలా చెప్పుకుంటారో, రాస్తారో నాకైతే అర్థమే కాదు. ఈ మాట ఈ శతాబ్దానికే పెద్ద జోక్. ఇలాంటి జోకులు వద్దు!" అంటూంది గ్రేసీ.*

బొటాకారాయి. ఒకప్పుడు గ్రామంలో ఆకలితో ఉన్నప్పుడు ఎంత అసహాయుడిగా ఉన్నారో, ఇప్పుడూ అంతే నిస్సహాయంగా ఉండిపోయారాయన. కాకపోతే అప్పటికీ ఇప్పటికీ తేడా ఏంటంటే నాటి ఆకలి బాధ ఇప్పుడు లేదు.

***

ఒకే రక్తం పంచుకుని పుట్టిన మామూలు సోదరి కాదామే. దర్బారీ ఆకలికీ, అన్నానికీ సంబంధించి ఎన్నో రహస్యమైన జ్ఞాపకాలు ఆవిడతో ముడిపడి ఉన్నాయి. దర్బారీకి కడుపునిండా అన్నం పెట్టడానికి ఆమె ఎప్పుడూ సిద్ధంగా ఉండేది. అక్క అందగత్తె కావడంతో గొప్పింటి సంబంధం దొరికింది. ఆమె బావగారు దగ్గరలోని పట్టణం 'నవడ'లో ఉద్యోగం చేసేవారు.

దర్బారీ గ్రామం నుంచి 'నవడ' వెళ్లడం చాలా సులువు. గ్రామం దగ్గరలోని రైల్వే స్టేషన్‌లో వెళ్లేటప్పుడు రెండు రైళ్లు, వచ్చేటప్పుడు మూడు రైళ్లు ఆగుతాయి. దర్బారీ అప్పట్లో హైస్కూల్లో చదువుతూ వుండేవాడు. ఒకరోజు వాళ్ల నాన్న "ఇప్పుడు అక్క 'నవడ' లో ఉందిట. ఈసారి అటువైపు వెడితే, అక్క సమాచారం తెలుసుకునిరా" అని అన్నారు. ఓ శనివారం నాడు అక్క దగ్గరికి వెళ్లాడు దర్బారీ.

అతడిని చూసి అక్క ఎంతో సంతోషించింది. కాళ్లు కడుక్కోడానికి నీళ్లు ఇచ్చింది. "అన్నం వడ్డిస్తాను. తిందువు గానిరా" అని అంది. నేలమీద చిన్న చాప పరచి, జగ్గుతోనూ, గ్లాసుతోనూ నీళ్లు పెట్టింది. దర్బారీ కూర్చున్నాడు. కంచంలో పదార్థాలు వడ్డించి తెచ్చిందామె. వాటిని చూసి అతని కళ్లు మెరిసాయి. అన్ని పదార్థాలతో, అంత రుచికరమైన భోజనం తిని ఎన్నాళ్లయ్యిందో? పప్పు, విడి విడిలాడుతున్న అన్నం, చేపల పులుసు, అప్పడాలు, సలాడ్... ఇవన్నీ చూసి అతడి నోరూరింది. కొద్ది కొద్దిగా రుచి చూసాడు. బాగా నచ్చాయతడికి.

"ఇవి ఏ బియ్యం అక్కా, ఈ చేపల పేరేమిటి?" అడిగాడు దర్బారీ.

"ఇవి బాస్మతీ బియ్యం. ఈ చేపల పేరు 'రాహ్వా' అంది అక్క.

అక్కవాళ్ల బావగారు భోజనప్రియుడు. ప్రతిపూట మాంసం, చేపలు లేనిదే ఆయనకి ముద్ద దిగదు. ఖరీదైన బియ్యమే కొంటారు. కంచంలోని పదార్థాలతో కడుపునిండా తిన్నాడు దర్బారీ. అక్క తృప్తిగా చూసింది. ఆమెకి కూడా కడుపు నిండినట్లయ్యింది.

తల్లిదండ్రుల క్షేమసమాచారాలు అడిగింది. వాళ్లు ఇంకా జబ్బు మనుషులు గానే ఉన్నందుకు నొచ్చుకుంది. ఇంట్లో సరుకులన్నీ ఉన్నాయా అని అడిగింది.

"వారం క్రితం వరకు పెద్దగా ఏమీ లేవు. పొలంలో ఈ మధ్యే రాగులు వేశాం. వాటితో రొట్టెలు చేసుకుని తింటున్నాం." చెప్పాడు దర్బారీ.

అక్కకి పెద్దగా ఆశ్చర్యం కలగలేదు. ఎందుకంటే ఈ పరిస్థితి ఆమె ఊహించినదే. దర్బారీ తల నిమురుతూ... "మున్నా, రోజులన్నీ ఒకేలా వుండవు. తిరిగి మనకే మంచి రోజులొస్తాయి. నువ్వు శ్రద్ధగా చదువు. తప్పకుండా నీకో మంచి ఉద్యోగం దొరుకుతుంది" అంది అక్క.

దర్బారీ అక్క ముఖాన్ని చూస్తుండిపోయాడు. నిజంగా అక్క చెప్పినట్లే అవుతుందా?

"నేను ఇక్కడ ఇంకా ఐదారునెలలు ఉంటాను. మా తోడికోడలికీ కొడుకు పుట్టాడు. వండి వడ్డించడం నుంచి చంటాడికి నూనె మర్దనా వరకు, ఈ ఇంటి పనులన్నీ నేనే చేయాలి. నీకు తెలుసుగా, మీ బావగారికి ఉద్యోగం లేదు. పైగా వీళ్లందరికీ తెలుసు నేనెంత పేద కుటుంబంలోంచి వచ్చానో..." అంటూ చెప్పడం ఆపింది అక్క. ఆమె

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# రంజని-కుందుర్తి అవార్డు-2003

రంజని

వచన కవితా పితామహుడు అభ్యుదయవాది కుందుర్తి స్మృతి చిహ్నంగా రంజని, ఎ.జి. ఆఫీస్ తెలుగు సాహితీ సమితి నిర్వహించే కుందుర్తి రంజని అవార్డు వచన కవితల పోటీల నిర్వహణలో ఈసారి (2003 సంవత్సరానికి) ఆంధ్రప్రభ సచిత్రవార పత్రిక కూడా చేయి కలుపుతోంది. ఈ పోటీలు జాతీయ స్థాయిలో జరుగుతాయి.

**2003 సంవత్సరానికి మొత్తం అవార్డు 2,500 రూపాయలు**
**అత్యుత్తమ కవితకి 1,000 రూపాయలు, యోగ్యతాపత్రం**
**ఉత్తమ కవితకి 500 రూపాయలు, యోగ్యతా పత్రం**
**పది మంచి కవితలకు ఒక్కొక్కదానికి 100 రూపాయలు, యోగ్యతా పత్రాలు.**

*నిబంధనలు:*

- కవిత సామాజిక స్పృహ కలిగి ఉండాలి.
- ఇంతవరకూ ప్రచురణ, ప్రసారం కానివి, దేనికీ అనువాదం అనుకరణ కాని వచన కవితల్ని మాత్రమే పంపాలి. ఇందుకు సంబంధించిన హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.
- ఒకరు ఎన్ని కవితలైనా పంపవచ్చు.
- కవితని కాగితంపై ఒకేవైపు రాయాలి.
- కవితలు పంపే కవరుపై 'రంజని-కుందుర్తి అవార్డు 2003' అని పేర్కొనాలి. కవిత ఉన్న కాగితంపై తమపేరు, విలాసం ఏదీ రాయకూడదు.
- పూర్తిపేరు, చిరునామా తదితర వివరాలు హామీ పత్రంలో మాత్రమే పేర్కొనాలి.
- ఫలితాలు విజేతలకు నేరుగాను, పత్రికా ముఖంగానూ తెలియజేస్తాం.
- ఎంపికైన కవితలపైన హక్కు 'రంజని'దే.
- న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం.

కవితలను పంపాల్సిన చిరునామా:

ప్రధాన కార్యదర్శి,
రంజని, తెలుగు సాహితీ సమితి,
ఏ.జీ. ఆఫీసు, హైదరాబాద్ 500 004.
లేదా
**Ranjaniagotss @ yahoo.co.uk** అనే **email**
అడ్రసుకు (స్కాన్ చేసి మాత్రమే)

**30-9-2003** లోగా అందేలా పంపాలి.
ఎంపికైన కవితలను
ఆంధ్రప్రభ సచిత్రవారపత్రికలో ప్రచురిస్తాం.

ముఖంపై బాధా వీచికలు కదలాడాయి.

ఇప్పుడు మా బావగారు భోజనానికి వచ్చే సమయమైంది. ముందు నువ్వు ఆయనకి నమస్కరించి, అప్పుడు మాట్లాడు..." అంది అక్క.

ఇంతలో ఆయన రానే వచ్చారు. ఇష్టం లేకపోయినా, దర్బారీ వంగి ఆయన పాదాలకు నమస్కరించాడు. ఆయన వినేటట్లుగా... "ఈ పూటకి ఇక్కడే ఉండిపో దర్బారీ, రేపొద్దున్నే వెళ్లచ్చులే..." అంది అక్క.

దర్బారీ ఆయన ముఖంకేసి చూశాడు. ఆయన ముఖంలో ఎటువంటి అభ్యంతరం కనబడలేదు. బహుశా పాద నమస్కారం మహత్యం కావచ్చు. ఇంకో రెండు పూటలా మంచి భోజనం దొరుకుతుందన్న ఆశతో అక్కడే ఉండిపోయాడు దర్బారీ.

పట్టణంలో రాత్రిపూట గడపడం అదే మొదటిసారి దర్బారీకి. పైగా బాత్‌రూం, లెట్రిన్, నీళ్లులాంటి అన్ని వసతులు ఉన్న క్వార్టర్స్‌లో ఉండడం ఇదే తొలిసారి. ఈ సౌకర్యాలన్నీ అతడికి ఎంతో నచ్చాయి. తమకు కూడా ఈ సౌకర్యాలు కల్పించమని భగవంతుడిని మనసులో కోరుకున్నాడు. పట్టణ జీవితం ఎంత శోభాయమానంగా ఉంటుందో కదా అని అనుకున్నాడు.

ఈ క్వార్టర్ పక్కనే ఆ పట్టణంలోని ఏకైక సినిమా హాలు 'సరస్వతీ టాకీస్' ఉంది. దర్బారీ ఇప్పటివరకూ హాల్లో సినిమా చూడలేదు. ఎప్పుడో డేరాలు వేసి ప్రదర్శించే సినిమాని నిల్చుని చూసాడు. ఇక్కడ ఆటకీ ముందు టికెట్ క్యూలో నిలబడి కొనుక్కోవడం, హాల్ పైన అమర్చిన లౌడ్ స్పీకర్ నుంచి పాటలు వినడం... అన్నీ కొత్తగా ఉన్నాయి. మాట్నీ ఆట సమయం కాగానే లౌడ్ స్పీకర్ లోంచి వచ్చే పాటలు క్వార్టర్ వరకూ వినిపించసాగాయి. కిటికీ దగ్గర కూర్చుని, చెవులను లౌడ్ స్పీకరుకు అప్పగించాడు దర్బారీ. హాల్లో కూర్చుని చూసే అదృష్టం తనకెప్పుడు వస్తుందో అని అనుకున్నాడు.

సాయంత్రం ఆఫీసునుండి ఇంటికి వచ్చేటప్పుడు రకరకాల పళ్లు తేవడం అక్కవాళ్ల బావగారికి అలవాటు. ఆయన ఇంటికి వచ్చే సమయానికి అక్క వంటింట్లోకి వెళ్లింది. లోపల్నుంచి నోరూరించే వాసనలు రాసాగాయి. కొద్దిసేపటిలోనే ఒక పళ్లెంలో వేడివేడిగా తినడానికి ఏదో తెచ్చింది. అందులో ఒక పదార్థం హల్వా. రెండోదేంటో అతడికి తెలియలేదు. దానిపేరు 'పనీర్ పకోడి' అని అక్కయ్య చెప్పింది. వాటి రుచి అద్భుతం! అవి తిన్నాక టీ ఇచ్చింది. పట్టణంలో పూట పూట తినే ఆహారానికి బ్రేక్‌ఫాస్ట్ అని, లంచ్ అని, స్నాక్స్ అని, సప్పర్ అని రకరకాల పేర్లుండడం అతనికి ఆశ్చర్యంగా తోచింది. రాత్రి భోజనంలో నెయ్యితో కాల్చిన గోధుమ రొట్టెలు, రెండు కూరలు వడ్డించింది అక్క. పలు విధాల ఆలోచనలతో రాత్రి దర్బారీకి నిద్రపట్టలేదు.

తెల్లారింది. కాలకృత్యాలు తీర్చుకున్నాక, సబ్బుతో శుభ్రంగా స్నానం చేశాడు. అసలు సబ్బువాడి ఎంత కాలమైందో అతనికే జ్ఞాపకం లేదు. బట్టలు వేసుకుని తయారయ్యాక, "టిఫిన్ తెస్తున్నాను. తినేసి వెళ్లు" అంది అక్క. ఒక పళ్లెంలో పూరి, కూర గ్లాసుతో పాయసం తెచ్చిందామె. వాటిని తిన్నాక, ఇక వస్తానంటూ బయల్దేరాడు దర్బారీ.

"భోజనం చేసి మధ్యాహ్నం బండికి



వెడుదువుగానిలే. మా బావగారు మాంసం తేవడానికి వెళ్లారు" చెప్పింది అక్క.

మాంసం పేరు వినగానే అతడి నోట్లో లాలాజలం ఊరింది. గ్రామంలో తన ఇంట్లో మాంసం తిని ఎన్ని నెలలు అయిందో. అంతే, ఆ పూటకి ఆగిపోయి, కడుపునిండా మాంసం తిన్నాడు. మధ్యాహ్నం బయల్దేరుతుంటే అక్కయ్య అతడి చేతిలో ఐదు రూపాయలు పెట్టి, 'ఆదివారాలు వస్తూండు' అని చెప్పి వీడ్కోలు పలికింది.

చూపాయి. తరచూ అక్కయ్య ఇంటికి వెళ్లసాగాడు. ఇలా రాకపోకలు కొనసాగిస్తుండగా, ఓసారి అక్కయ్య వాళ్ల బావగారు దర్బారీకేసి తీవ్రమైన దృష్టితో కొరకొరా చూశారు. ఆయన ముఖంలో చిరాకు కనబడింది.

ఒకరోజు అక్క ఓ సంచీలో కొన్ని సబ్బులు, సర్ఫ్, బిస్కట్లూ, నూనె పాకెట్లు మొదలైన సామాన్లు దర్బారీకి ఇచ్చి "ఇవి ఇంటికి తీసుకెళ్లు మున్నా" అంది. బహుశా అవి అక్క తన వాటాలో దాచుకున్నవి అయ్యుంటాయి. వీటిని చూసాక వాళ్లమ్మ దర్బారీని తిట్టింది. "నువ్వు చేసిన పనేం బాలేదురా! అక్క వాళ్లింట్లోంచి సామాన్లు తెస్తావా? రోజు రోజుకీ నువ్వు పాడైపోతున్నావు. నీ పద్ధతులు మార్చుకో" అంటూ మందలించింది. పాపం దర్బారీకి నోటమాట రాలేదు. వీటిని చూసి అమ్మ సంతోషిస్తుందని అనుకున్నాడు. అమ్మ, నాన్న ఈ సామాన్లనేం వాడలేదు. వాళ్లిద్దరు బట్టలను సోడాతోనో లేక చాకలి చవుడుతోనో ఉతుక్కునేవారు. స్నానానికి నల్లమట్టి ఉపయోగించేవారు. దర్బారీ ఒక్కడే ఆ సబ్బులను, సర్ఫ్‌ను వాడాడు. బావి దగ్గర స్నానం చేస్తుంటే, జనాలు అతడికేసి వింతగా చూసేవారు. ఆ సబ్బుని ఎక్కడో దొంగతనం చేసి తెచ్చాడేమోనని అనుకునేవారు.

ఎందుకంటే ఆకలిని తట్టుకోలేక దర్బారి రెండు మూడు సార్లు ఇతరుల పొలాల్లోంచి శనగలు, ఆలుగడ్డలు, చిలగడదుంపలు దొంగతనం చేసి తెచ్చేవాడు. అయితే అమ్మా నాన్న మాత్రం వాటికేసి చూసేవారు కాదు. మౌనంగా ఆకలిని భరించేవారు కాని దర్బారీ తెచ్చిన పదార్థాలను ముట్టుకునేవారు కాదు. వాళ్లది 'చాదస్తం' అనుకునేవాడు దర్బారి.

ఆకలికి ఓర్వలేక, ఏ పనికైనా సిద్ధమయిపోయేవాడు దర్బారీ. అయితే అక్క ఇంటికి వెళ్లటం ప్రారంభించాక, అతడికి ఆకలి సమస్య తీరిపోయింది. దాంతో అతడు చెడు మార్గాలలో పడిపోయే అగత్యం తప్పిపోయింది. "రెండు రోజులు అక్కయ్య వాళ్లింట్లో కడుపునిండా తింటే మిగతా ఐదు రోజులు గ్రామంలో కాలం గడిపేయచ్చు. కాని అక్కవాళ్ల బావగారి తీవ్రమైన చూపులను భరించడమే కష్టం" అనుకున్నాడు దర్బారీ.

ఈసారి దర్బారీ అక్కయ్య వాళ్లింటికి బయల్దేరగానే అడ్డంకులు ఎదురయ్యాయి. రైలు చాలా ఆలస్యంగా వచ్చింది. అక్కవాళ్ల ఊరు చేరేసరికి మిట్టమధ్యాహ్నం అయ్యింది. ఆదివారం కావడంతో, అక్క దర్బారి రాకను ఊహిస్తోంది. కిటికీ దగ్గర నుంచుని వీధిలోకి తొంగి చూస్తోంది. సందు మొదట్లో దర్బారీ కనబడగానే, ఆమె గబుక్కున అతడికి ఎదురెళ్లింది.

"నీ కోసం ఎదురుచూస్తున్నాను మున్నా, నువ్విలా చీటికి మాటికి రావడం మా బావగారికి

నచ్చడం లేదు. నన్ను చాలా మాటలు అన్నారు. నన్నంటే ఫర్వాలేదు. కాని వాళ్లు నిన్నేమైనా అంటే నేను తట్టుకోలేను" అని చెప్పింది బాధగా.

ఒక్కక్షణంపాటు ఆమెకేసి చూసాడు దర్బారీ. క్రితంసారి తనకు సామాన్లు ఇచ్చిన సంగతి వాళ్లింట్లో తెలిసిపోయిందేమో? అక్క నిస్సహాయతని చూసి... "పోనీలే అక్కా, నేను వెళ్లిపోతాను. ఫర్వాలేదు. నా మూలంగా నువ్వు వీళ్లతో గొడవపడద్దు. వీళ్లతోనే నువ్వు కలిసి బతకాలి. బావగారు సక్రమంగా ఉండి ఉంటే, అది వేరే సంగతి. నువ్వు వెళ్లు. నేను పక్కింట్లో ఓ గ్లాసుడు మంచినీళ్లు తాగి వెళ్లిపోతాను" అన్నాడు దర్బారీ.

"పక్కింటి వాళ్లింట్లోకి ఎందుకు? మా ఇంట్లోంచే ఇస్తాను. ఇప్పుడు ఎవరూ చూడరు. పైగా అందరూ నిద్రపోతున్నారు" అంటూ అక్క లోపలికి వెళ్లి, ఓ గ్లాసు నీళ్లల్లో చక్కెర కలిపి తెచ్చిచ్చింది. గట గటా తాగేసాడు దర్బారీ. మండుటెండలో కాళ్లకి చెప్పులు లేకుండా, కేవలం భోజనం కోసం ఇంతదూరం వచ్చిన దర్బారీని చూస్తే అక్కకి జాలేసింది. పాపం, అతడి పాదాలు బొబ్బలెక్కిపోయాయి. అలాగే తిరిగి వెళ్లాలి తప్పదు. అక్క హృదయం ద్రవించిపోయింది.


"మున్నా, నన్ను క్షమించు. నిన్ను వీధిలోంచే తిప్పి పంపేస్తున్నాను. ఎండనపడి వచ్చావు. నిన్ను కాసేపు విశ్రాంతిగా కూడా కూర్చోనివ్వడం లేదు. నేనేం పాపం చేశానో... నేను చచ్చినా, ఇక నువ్వు రావద్దురా..." అంది గద్గద స్వరంతో.

"సరే అక్కా ఇంకెప్పుడు రాను. దయచేసి 'చావు' మాటెత్తకు" అన్నాడు దర్బారి. అక్క కళ్లలోంచి నీళ్లు జలజలా రాలాయి. దర్బారీ మనసులో అపరాధభావం తలెత్తింది.

"వద్దక్కా ఏడవకు. నేనో మూర్ఖుడిని. నిన్ను బాధపెట్టాను. నీ గౌరవం సంగతి పట్టించుకోకుండా [illegible] ఇంట్లో తేరగా పడితిన్నాను. [illegible] తప్పేం లేదు..." [illegible] దర్బారీ.

"నేనెంత [illegible] మా ఇంట్లో నీకింత అన్నం పెట్టలేకపోతున్నాను. మున్నా, నేనే కనుక సమర్థురాలిని, శక్తిమంతురాలిని అయితే నీకు జీవితాంతం అన్నం పెడుతూనే ఉంటాను. నిజం మున్నా, నువ్వు అన్నం తినటం చూస్తుంటే నాకెంతో తృప్తి కలుగుతుంది. అన్నాన్ని పూజిస్తున్నట్లుగా తోస్తుంది" అంది అక్క.

దర్బారీ అక్క కాళ్లకి దండం పెట్టి వెనుదిరిగాడు. అక్క చేతిలో పదిరూపాయలు నోటు పెడుతూ "బయట ఎక్కడైనా, ఏదైనా తిను. చూడు తమ్ముడూ, ఈ ఆకలిని జయించాలంటే ఒకటే మార్గం ఉంది. అది నువ్వు బాగా చదువుకుని, మంచి ఉద్యోగం సంపాదించుకోవడమే..." అని చెప్పి సాగనంపింది.




అప్పటినుంచి దర్బారీ ఎన్నడూ కేవలం తిండికోసం అక్క వాళ్లింటికి వెళ్లలేదు. దాదాపు ఒక సంవత్సరం తర్వాత, ఒక విశేష వార్త తీసుకుని అక్క ఇంటికి వెళ్లాడు. వెడుతూనే అక్కతో అన్నాడు "అక్కా, నేను మీ ఇంట్లో తినడానికి రాలేదు. నిన్ను కలవడానికి వచ్చాను. వెంటనే వెళ్లిపోతాను. నువ్వు బాగా చదువుకోమని చెప్పావు కదా! నా చదువెలా ఉందో నీకు చెబుదామని వచ్చాను. నేను మెట్రిక్ పాసయ్యాను. ఇదుగో నా మార్కుల జాబితా" అంటూ మార్కుల లిస్టు చూపించాడు.

అక్కకి విస్మయం, ఆనందం, గర్వం ఒకేసారి కలిగాయి.

"ఇక వెళతానక్కా" అంటూ దర్బారీ వెనుదిరిగాడు.

"ఆగరా" అంటూ అక్క వచ్చి, అతడి చేతిలోని మార్కుల లిస్టు తీసుకుంది. మొత్తం ఎన్ని మార్కులు వచ్చాయో గబ గబా లెక్కపెట్టింది. ఆపై సంతోషం పట్టలేక, దర్బారీని దగ్గరకు తీసుకుని... "ఈ రోజు నువ్వెంత మంచివార్త వినిపించావురా! ఈ సంతోషంలో నీ నోరు తీపి చేయకుండా పంపుతానా ఏం? అది పెద్ద నేరం..." అంది.

"అయితే అక్కా, తొందరగా లోపలికి వెళ్లి, ఓ చెంచాడు చక్కెర తీసుకురా. లేకపోతే మీ బావగారు చూసినా చూస్తారు" అన్నాడు దర్బారీ.

"చూస్తే చూడనీ. ఈ వేళ నేనెవరికీ భయపడను. నువ్వు ఈరోజు విజేతవు. ఆకలిని జయించావు..." అంటూ అక్క అతడిని లోపలికి తీసుకెళ్లింది. ఇంట్లో వున్న మంచి మంచి పదార్థాలు తెచ్చి తినమంది. ఆ ఇంట్లో ఇకపై ఏమీ తినకూడదని గట్టిగా నిశ్చయించుకున్నాడు దర్బారీ. కాని అక్క ప్రేమతో పెట్టిన వాటిని కాదనలేకపోయాడు. పాత నిర్ణయాన్ని మరచిపోయాడు. వాటిని తింటూండగానే అక్కవాళ్ల బావగారు వచ్చారు. ఆయనతోపాటు దర్బారీ వయసే ఉండే ఆయన ఆఖరి తమ్ముడు కూడా వచ్చాడు.

దర్బారీ భయపడ్డాడు. తనకు చివాట్లు తప్పవని భావించాడు. అయితే ఈసారి ఆయన చూపుల్లో తీక్షణత లేదు. ఆయన చాలా ప్రసన్నంగా ఉన్నారు. విశ్రాంతిగా కుర్చీలో కూర్చొని, వాళ్ల తమ్ముడిని చూపిస్తూ "వీడు జ్ఞాపకం ఉన్నాడా? మా చిన్న తమ్ముడు. మెట్రిక్ పరీక్ష రాసాడు. రెండవతరగతిలో పాసయ్యాడు. నువ్వేమో వరమ దద్దమ్మవి... తిండిపోతువి... తిరుగుబోతువి. ఎప్పుడూ చదివినట్లే కనబడవు. మరెలా పాసవుతావు? మావాడిని చూసి సిగ్గు తెచ్చుకో..." అని అన్నారాయన.

దర్బారీ మిగిలిన పదార్థాలను గబగబా తినేసాడు. చేతులు కడుక్కుని కూర్చున్నాడు. ఆయనకి తన మార్కుల లిస్టు చూపించాలా వద్దా అనే సంశయంలో ఉండిపోయాడు. ఆయన అన్న మాటలన్నీ అక్క లోపల్నించి వింది. ఆ మాటలకి దర్బారీ ఏమీ సమాధానం చెప్పకపోవడంతో, గుమ్మం దగ్గరికి వచ్చి, "మున్నా, నీ మార్కుల లిస్టు బావగారికి

చూపించు..." అని అంది.


జేబులోంచి మార్కుల లిస్టు తీసి చూపించాడు దర్భారీ. వాటిని చూసిన బావగారికి ఆశ్చర్యంతో నోటమాట రాలేదు. దర్భారి రెండవ తరగతిలో కాకుండా, మొదటి తరగతిలో, అందులోను ఉత్తమ శ్రేణిలో పాసయ్యాడు. ఆయనకి బాగా సంతోషం వేసింది. దర్భారీని చూసినప్పుడు ఆయనకి సంతోషం కలగటం ఇదే మొదటిసారి.

"నిజంగా అద్భుతం చేసి చూపించావయ్యా! నిన్ను ఇప్పటిదాకా దద్దమ్మవని, చవటవని అనుకున్నాను. కాని నువ్వు తెలివిగలవాడివని నిరూపించుకున్నావు" అని దర్భారీతో అంటూ తన జేబులోంచి ఇరవై రూపాయలనోటు తీసి తన తమ్ముడికిచ్చి 'మీ ఇద్దరు వెళ్లి సరస్వతి టాకీస్‌లో సినిమా చూడండి. ఏదైనా మిఠాయి కొనుక్కోండి' అని అన్నారు.

తన పేదరికాన్ని అవకాశంగా తీసుకుని తనని తిట్టి, చులకనగా చూసిన ఆ పెద్దమనిషి చేసిన ప్రతిపాదనని తిరస్కరించాలనుకున్నాడు దర్భారీ. కాని హాల్లో సినిమా చూడాలన్న తన చిరకాలపు వాంఛ నెరవేరబోతున్నందువల్ల సరేనన్నాడు. బాగా చదువుకున్నందుకు బహుమతి ఈ సినిమా అని అనుకున్నాడు. హాల్లో కూర్చుని సినిమా చూడాలన్న అతడి కోరిక ఇన్నాళ్లకి నెరవేరింది. కొన్ని రోజుల తర్వాత అక్క ఇంటి పరిస్థితులు తారుమారయ్యాయి. దర్భారి బావగారు నిష్క్రమించడంవల్ల, చేతకాని తనంవల్ల, ఆయనను బంధువులు మోసం చేసి ఆస్తి కాజేసారు. అక్క కుటుంబం చాలా కష్టాలు పడింది. దర్భారీ తన లేమిలోను చదువుకొనసాగించి, ఒక స్టీలు కంపెనీలో ఉద్యోగం సంపాదించాడు. అక్క ఎంత కష్టంలో ఉన్నా, ఎన్నడూ చేయి చాచి దర్భారీని డబ్బు అడగలేదు. ఏదో వంకతో అక్క ఇంటికి వెళ్లినప్పుడల్లా దర్భారీ ఎంతో కొంత సహాయంచేసి వచ్చేవాడు.

***

గతమంతటిని ఒకసారి పునరావలోకనం చేసుకుంటే, అక్కనోరు తెరిచి డబ్బులు అడగడం ఇదే మొదటిసారనిపించింది దర్భారీకి. అది కూడా పెద్ద మొత్తం ఏమీ కాదు. తన మొత్తం సంపాదనంతా అక్కకి ఇచ్చేసినా, తన చిన్ననాడు అక్కపెట్టిన అన్నానికి ఋణం తీర్చుకోలేరాయన. అంతటి ప్రేమమయి అయిన ఆమెను రక్షించడానికి తన కొడుకులు



### ఎప్పటికైనా ఆ పని చేస్తా!

అంటూంది నేపాలీసుందరి మనీషాకోయిరాలా. "రామ్‌గోపాల్‌వర్మలా చిత్రాలు నిర్మించాలనేది నా జీవితాశయం. అతని సినిమాలంటే నాకు ఆరాధన. వివిధ విషయాలతో అతనెప్పుడూ చేసే ప్రయోగాలు నన్ను ముగ్ధురాలిని చేశాయి. చిత్రనిర్మాణమే కాదు, టీవీ ఛానెల్స్‌కు సాఫ్ట్ వేర్ సరఫరా చేస్తాను. మరో రెండు మూడేళ్లలో చిత్రదర్శకురాలిని కూడా అవుతాను. యూరోపియన్ సినిమాలంటే నాకిష్టం. అలాంటివి ప్రయోగాత్మకంగా, అందరూ కలకాలం గుర్తుంచుకునేలా తీస్తాను. కోరికలూ, ఆశయాలూ వుంటేనే కదా మనిషి ముందుకు సాగేది?" అని ప్రశ్నిస్తోంది మనీష. కాదనగలమా?

ఐదువేల రూపాయలు ఇవ్వడానికి వెనుకాడుతుండడం ఆయనకి బాధగా ఉంది. దర్భారీ విచారంలో మునిగిపోయారు.

కొడుకులకేసి తిరిగి కొంచెం తీవ్రమైన గొంతుతో...

"కార్పెట్‌లు, కర్టెన్లు, టీవీ, బైక్, వీటిని కొనడానికి మీ దగ్గర డబ్బులున్నాయి. కాని మా అక్క ప్రాణాలు కాపాడడానికి అవసరమైన ఐదువేలు మీరు ఇవ్వలేరా? ఆమె నా ఆకలి రోజులలో కడుపునిండా అన్నం పెట్టిన దేవతరా! ఆ రోజుల్లో నాకు ఐదు, పది రూపాయలు చొప్పున ఎన్నిసార్లు ఇచ్చిందో లెక్కపెట్టగలనా?" అంటూ భోరున విలపించసాగాడు దర్భారీ.

ఆయన చిన్న కొడుక్కి ఇదంతా ఏమీ నచ్చలేదు.

"ఏంటి నాన్నా, ఏమీ తెలియకుండా మాట్లాడుతున్నారు. మా దగ్గర డబ్బు బ్యాంకుల్లో తేరగా మూలుగుతోందని అనుకోకండి. వాస్తవానికి సమాజంలో మా స్థాయిని, హోదాని బట్టి, దాన్ని నిలుపుకోడానికి మేము ఈ మాత్రం వస్తువులైనా కొనాలి. పైగా నాన్నా, ఈ స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి మా ఇద్దరి జీతాలు కూడా సరిపోడం లేదు. మరి ఇవన్నీ ఎలా ఏర్పాటు చేస్తున్నామో తెలుసుకోవాలనుకుంటున్నారా? అయితే వినండి. మైక్రోవేవ్ ఒవెన్ ధరను 36 వాయిదాలలో చెల్లించేలా ఒప్పందం కుదుర్చుకున్నాం. టీవీ, ఆడియో సిస్టంలకు చాలా తక్కువ ధర చెల్లించి 'ఎక్ఛేంజ్ ఆఫర్'లో తీసుకున్నాం. ఎందుకంటే అవి చాలా పాతబడిపోయాయి. పోతే కార్పెట్‌ను క్రెడిట్ కార్డుపైన తీసుకున్నాం. బైక్‌ని అన్నయ్య ఆఫీసులో అప్పుతీసుకుని కొన్నాడు. ఎందుకంటే పాత బైక్ పెట్రోల్ తెగ తాగుతోంది. కొత్త బైక్ జపాన్ కంపెనీది. తక్కువ పెట్రోల్‌తో ఎక్కువ దూరం నడుస్తుంది. ఈ మధ్య మేము కారు కూడా కొందామని అనుకుంటున్నాం. ఎందుకంటే ఇరుగుపొరుగు అందరికీ కార్లు ఉన్నాయి. అందరూ అడుగుతున్నారు కారు ఎప్పుడు కొంటారని. బ్యాంకులో లోను తీసుకోవాలని చూస్తున్నాం. ఈ విధంగా మా సంపాదనంతా వాయిదాలు కట్టడానికే సరిపోతుంది. దీన్నిబట్టి మా పరిస్థితి ఏమిటో అర్థం చేసుకోండి. మీరు ఇంటి వ్యవహారాలేవీ పట్టించుకోవడం లేదు కాబట్టి మీకు ఈ విషయాలేవీ అర్థం కాక పొరబడుతున్నారు..." అన్నాడతడు.

దర్భారీ ప్రసాద్‌కీ తలతిరిగిపోయింది. ఇద్దరు సంపాదిస్తున్నా, ఇంటి నిర్వహణ, కష్టంగా ఉండడం ఆయనకి ఆశ్చర్యంగా తోచింది. స్టాండర్డ్స్ మెయిన్‌టెయిన్ చేయడానికి అప్పులా? ఇది ప్రమాదకరమైన ధోరణి కాదా? మన దగ్గర కొనుగోలు శక్తి లేకపోయినా, అప్పు ఇచ్చైనా సరే కొనిపించే మార్కెట్ మాయాజాలం ఎంతలా వ్యాపిస్తోంది? 'ఎక్ఛేంజి ఆఫర్', 'క్రెడిట్ కార్డ్', 'కన్స్యూమర్ లోన్', 'ఇన్‌స్టాల్‌మెంట్స్' ఇవన్నీ అప్పుద్వారా కొనేందుకు ఆకర్షణీయమైన పేర్లు. వినిమయ సంస్కృతి పన్నిన వ్యూహంలో తన కొడుకు లిద్దరూ చిక్కుకుపోయారని ఆయన గ్రహించారు. అక్కకి తనిక ఏ మాత్రం సహాయం చేయలేనని ఆయనకి అర్థమైంది.

ఒక నెలరోజుల తర్వాత అక్క చనిపోయిందనే వార్త తెలిసింది. చిన్న పిల్లాడిలా వెక్కి వెక్కి ఏడ్చారు దర్భారీ. అక్క చావుకి కారణం ఎవరు? ఆమె పేదరికమా? దర్భారీయా? ఆయన కొడుకులా? లేక మార్కెట్ మాయాజాలమా? ■